

మంత్రి హరీశ్‌రావును కలిసిన కొల్లూరు నాయకులు

# నెల రోజుల్లో కొల్లూరును మండలం చేస్తాం

◆ **మంత్రి హరీశ్‌రావు**

నవాబ్‌పేట, నవంబర్ 28 : నవాబ్‌పేట మండలంలోని కొల్లూరు మేజర్ గ్రామ పంచాయతీని మూడోసారి అధికారం చేపట్టిన నెలరోజుల్లోనే సీఎం కేసీఆర్‌తో మాట్లాడి ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ప్రకటించారు. కొల్లూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం మంత్రి హరీశ్‌రావును హైదరాబాద్‌లోని ఆయన చాంబర్‌లో కలిశారు. కొల్లూరు మండలం చేయాలని వారు మంత్రిని కోరగా ఆయన స్పందిస్తూ స్థానికుల అభీష్టం మేరకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సూచన ప్రకారం కొల్లూరును త్వరలోనే మండలంగా ఏర్పాటు చేస్తామన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యేగా లక్ష్మారెడ్డిని మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. హరీశ్‌రావును కలిసిన వారిలో మార్కెట్ వైస్ చైర్మన్ చందర్‌నాయక్, నాయకులు రఘు, రాజు, రఘుగౌడ్, సేవ్యానాయక్, కృష్ణారెడ్డి, రామ్‌మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# మాది మాటల ప్రభుత్వం కాదు

◆ **ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

రాజాపూర్, నవంబర్ 28 : బీఆర్ఎస్ ప్రభుత్వానిది మాటలు చెప్పి మోసం చేసే పార్టీ కాదని చెప్పిన హామీల ను తప్పకుండా నేరవేర్చే పార్టీ అని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నా రు. మంగళవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం ని ర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలు, బో నాలతో వచ్చి ఎమ్మెల్యేకు మంగళహారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు మన బతుకులు ఏట్లా ఉండే ఉప్పుడు ఏట్లా ఎన్నాయో అలోచించుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ పేదల అభివృద్ధి సంక్షేమానికి ఎన్నికల మ్యానిఫెస్టోలో లేని ఏన్నో పథకాలను పేదలకు అందించారని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మితే మన బతుకులు మళ్లీ చికట్లోకి పోతాయాని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి మన బతుకులు బాగుచేసుకుందామని పిలుపునిచ్చారు. ఈనెల 30వ తేదీన జరుగు ఎన్నికల్లో వీవీ ప్యాట్‌లో 2వ నెంబర్‌ను నొక్కి కారు గుర్తు కు ఓటు వేయాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ మోహన్‌నాయక్, ఎంపీటీసీ అభిమన్యురెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు బచ్చిరెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహులు, ఏఎంసీ డైరెక్టర్లు తిరుపతయ్య, మల్లేశ్‌గౌడ్, శ్రీశైలం, సత్త య్య, అచ్చయ్య, యాదగిరి, రమేశ్‌నాయక్, నర్సింహులు, పాల్గొన్నారు.



రాజాపూర్‌లో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# జన హోరు.. ప్రచార జోరు

- పేదల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం
- అభివృద్ధి చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలి
- సీఎం కేసీఆర్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం
- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్
- కారు గుర్తుకు ఓటేయాలంటూ అభ్యర్థన
- బీఆర్ఎస్ అభ్యర్థుల రోడ్‌షోకు బ్రహ్మరథం

నవాబ్‌పేట, నవంబర్ 28 : కాంగ్రెస్ నాయకులు చెప్పే అబద్ధపు హామీలను నమ్మి ఓటేస్తే గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి ఆగిపోతుందని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సీ.లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నవాబ్‌పేటలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో కలిసి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధు, రైతుబీమా, 24గంటల కరెంటు నిలిచిపోతుందని తెలిపారు. తాగునీటి కోసం మహిళలు మళ్లీ రాత్రి వేళల్లో జాగారం చేయాల్సిన పరిస్థితులు వస్తాయని తెలిపారు. మూడోసారి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే కొల్లూరు గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రజలు కారుగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మయ్య, మూడా డైరెక్టర్ చెన్నయ్య, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ గోపాల్‌గౌడ్, మండల కోఆప్షన్ సభ్యులు తాహెర్, మాజీ జెడ్పీటీసీ ఇందిరాదేవి, మాజీ ఎంపీపీ శీనయ్య, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు శ్రీను, నాయకులు నాగిరెడ్డి, అబ్దుల్లా, రఘుపాల్గొన్నారు.

**బాలానగర్‌లో..**

బాలానగర్, నవంబర్ 28 : సీఎం కేసీఆర్ ఆశీస్సులతో జడ్చర్ల నియోజకవర్గాన్ని అత్యంత వేగంగా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం మండలంలోని కేతిరెడ్డిపల్లిలో సింగిల్ విండో డైరెక్టర్ నాగిరెడ్డితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ సేవే లక్ష్యంగా పని చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తు కు ఓటు వేయాలని కోరారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్‌ను గిరిజన రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్‌నాయక్ శాలువా, గజమాలతో సన్మానించారు. అదేవిధంగా మండలంలోని పెద్దరేవల్లిలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రాజుగౌడ్, చింత కుంటతండా, మామిడిగుట్టతండాల్లో బీఆర్ఎస్ నాయకులు నాగేందర్‌నాయక్, శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా మంగళవారం బీఆర్ఎస్ యూత్ వింగ్ మండలాధ్యక్షుడు సుప్ప ప్రకాశ్ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల నుంచి యువకులు బైక్ ర్యాలీ తో జడ్చర్లకు బయలు దేరారు. అదేవిధంగా మండలంలో ని ఉడిత్యాలలో బైక్‌ర్యాలీని బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌గౌడ్ ప్రారంభించారు. జై కేసీఆర్, జై లక్ష్మారెడ్డి అనే నినాదాలు చేసుకుంటూ బయలు దేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు లక్ష్మణ్‌నాయక్, మాజీ సర్పంచ్ సుధాకర్‌రావు, చెన్నారెడ్డి, నాగేందర్ నాయక్, నాగిరెడ్డి, రాంరెడ్డి, నరేందర్‌నాయక్, లింగారెడ్డి, శశికాంత్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, నర్సింహులు ఉన్నారు.



నవాబ్‌పేటలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

**జడ్చర్లలో..**

జడ్చర్ల, నవంబర్ 29 : జడ్చర్ల మండలంలోని ఆయా గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తరపున ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేపట్టారు. మంగళవారం చివరి రోజు నెక్కొండ, లింగంపేట, కోడ్గల్, దేవునిగుట్టతండా, గోప్లాపూర్, చర్లపల్లి, నసరుల్లాబాద్, మాచారం, గొల్లపల్లి, తంగెళ్లపల్లి తదితర గ్రామా ల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కారుగుర్తుకు ఓట్లు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పాతపథకాలతోపాటు కొత్త పథకాలు అమలు కావాలంటే అది ఒక్క బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గ్రామాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



బాలానగర్ : కేతిరెడ్డిపల్లిలో ప్రచారంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్



జడ్చర్ల : లింగంపేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు



జడ్చర్ల : నెక్కొండలో ప్రచారం చేస్తున్న నాయకులు